# పండగలోపు పనులు పూర్తి కావాల్సిందే..

**సాలూరు, నవభూమి :** సాలూరు గ్రామ దేవత శ్యామలాంబ అమ్మవారి పండగలోగా అభివృద్ధి పనులు పూర్తి కావాల్సిందేనని మున్సిపల్ చైర్మన్ పువ్వల ఈశ్వరమ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థాని క మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది ఎజెండాలోని అంశా లను చదివి వినిపించారు. ప్రభుత్వం రెండు కోట్ల రూపా యలను రీయంబర్స్‌మెంట్ పద్ధతిపై విడుదల చేసిన గ్రాంటుకు సంబంధించి 81 అభివృద్ధి పనులను చేయుట కు కౌన్సిల్ తీర్మానం చేసింది. అయితే రక్షిత తాగునీటి పథకాలు, విద్యుత్, పారిశుధ్యం, సాముహిక మరుగుదొ డ్లు, పార్కుల అభివృద్ధి మొత్తంగా ఈ పనులన్నింటినీ మేనెలలో నిర్వహించనున్న గ్రామదేవత పండుగలోగా పూర్తి చేయాలని పాలక వర్గం కోరింది. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. పండగ సందర్భంగా సాలూరు ఏరియా ఆసుపత్రి విభాగంలో స్పెషల్ శానిటేషన్ చేసేందుకు పది రోజులకు రూ.4లక్షలు ఖర్చు అవుతుందని ఆ డబ్బులను మున్సిపల్ సాధారణ నిధుల నుంచి ఖర్చు చేసేందుకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్ అధికారులు తీర్మానం ద్వారా కోరారు.



## ఏపీ రాజ్యసభ అభ్యర్థిని కలిసిన దెందులూరు మండలం భాజపా నాయకులు



**దెందులూరు ఏప్రిల్ 29 నవభూమి** ఏపీ రాజ్యసభ అభ్యర్థిగా ప.గో.జిల్లా బిసి నేత పాక సత్యనారాయణ ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఏలూరు భాజపాధ్యక్షులు చౌటుపల్లి విక్రమ కిషోర్, దెందులూరు మండల శాఖ భారతీయ జనతా పార్టీ నాయకులు మండూరి బుజ్జి గోపాల్, మండల అధ్యక్షులు చీకటి లక్ష్మీ ప్రసన్న ప్రభు చౌదరి,రాజ్యసభ అభ్యర్థిగా ప.గో.జిల్లా బీజేపీ నేత పాక వెంకటసత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

## చల్ల చింతలపూడి గ్రామం పరిధిలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ





**దెందులూరు ఏప్రియల్ 29 నవభూమి** గ్రామీణ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పిస్తూ ఎండ దెబ్బ తగలకుండా ఉదయం పూటనే పనులు నెరవేయిస్తూ ఉపాధి కూలీలకు సురక్షితమైన తాగునీరు మజ్జిగను అందిస్తున్నామని చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమనరావు గౌడ్, దెందులూరు మాజీ వైస్ ఎంపీపీ మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, చల్ల చింతపూడి గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుమూడి రాంబాబు అన్నారు, మంగళవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి పంచాయతీ పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా పనులు నిర్వహిస్తున్న కూలీలకు సురక్షితమైన త్రాగునీరు మజ్జిగలను టిడిపి నేతల తో కలిసి కూలీలకు కూటమి సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తూంపాటి ఆంజనేయులు, పుసులూరి యుగంధర్, పుసులూరి బుజ్జిబాబు, యర్రంశెట్టి నాగరాజు, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు

## పోతునూరు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు

**దెందులూరు, ఏప్రిల్ 28 నవభూమి** మండలంలోని పోతునూరు శాఖా గ్రంథాలయంలో విజ్ఞాన శిక్షణ తరగతులు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు .వివిధ స్కూల్ ల నుండి విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతులను పోతునూరు జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కె అస్సాన్ వలి , పోతునూరు గ్రంథ పాలకులు రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వలి గ్రంథ పాలకుడు రాంబాబు మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యత గురించి చెప్పి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. మరొక రిసోర్స్ పర్సన్ ఎల్ యేసయ్య మాట్లాడుతూ పిల్లలకు జీకే మరియు ఇంగ్లీష్ స్కిల్స్ గురించి బోధించారు. అనంతరం పిల్లలకు స్నాక్స్ అందించారు.





## రూరల్ డెవలప్మెంట్ ట్రస్టును

# కాపాడుకుందాం

- ఎఫ్‌సిఆర్ ఎ పునరుద్ధరించాలని కోరుతూ జిల్లాలో ఆందోళనలు
- అనంతపురం ఆర్డిటి జిల్లా ప్రజలకు ఒక వరం
- మే 2 ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడానికి సిద్ధమైన వామపక్ష నేతలు

**అనంతపురం బ్యూరో ఏప్రిల్ 29 నవభూమి** అనంతపురం జిల్లాలో ఆర్ డి టి సంస్థ ఉండడంవల్ల లక్షలాదిమంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు .పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్డిటి సంస్థ అండగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలో 1969 సంవత్సరంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపూర్ జిల్లాలో ఆర్ డి డి సంస్థను ఏర్పాటుచేసి జిల్లాలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంతోపాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ప్రభుత్వాలతో సమాంతరంగా పనిచేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంలో ఆర్టిడి సంస్థ ఎంతో కృషి చేస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ఎ అనుమతిని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలని ఇతర దేశాల నుండి వచ్చే నిధులకు ఆటంకం కలిగించకుండా నిధులు విడుదల చేయాలని కోరుతూ జిల్లాలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలు వామపక్షాల నేతలు, ఎన్జీవో నేతలు ప్రజా సంఘాల నాయకులు ఆర్డిటి సంస్థను కు మద్దతిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనంతపూర్ జిల్లాలోని ఎంపీలు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో గత మూడు రోజుల నుంచి అనంతపురం జిల్లాలో అఖిలపక్ష సంగం నేతల ఆధ్వర్యంలో అనంతపూర్ నగరంలోని పలుచోట్ల ఆర్ డి టి సంస్థను కాపాడుకుందాం ఎఫ్ సి ఆర్ పునరుద్ధరించుకుందాం అనే నినాదంతో పలుచోట్ల సమావేశాలు నిర్వహించి అందరూ ఐక్యమత్యంతో ఆర్డిటి సంస్థకు తమ మద్దతును ప్రకటిస్తున్నారు. కులాలకు, మతాలకు పార్టీలకు అతీతంగా అందరూ ముందుకొచ్చి ఆర్డిటి సంస్థను కాపాడుట కోసం సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వైసిపి, సిపిఐ, సిపిఎం, బి ఎస్ పి పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులతోపాటు కూటమి ప్రభుత్వానికి చెందిన ఎంపీలు బికె పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ పాటు మాజీ ఎమ్మెల్యే లు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి లు హాజరై ఆర్డిటి సంస్థ చేసిన సేవలు గురించి వివరించారు. అలాగే అనంతపూర్ నగరంలోని అలేఖ్య ఫంక్షన్ హాల్ లో షఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, సిపిఎం నేత రాంభూపాల్ మాజీ మేయర్ మదమంచి స్వరూప, డిప్యూటీ మేయర్లు కోగ టం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య , తదితరులు విచ్చేసి ఆర్డిటి సమస్త చేసిన సేవలు గురించి మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ కరువు జిల్లాను అభివృద్ధి చేయడానికి ఆర్డిటి సంస్థ ఎంతో దోహద పడిందని అన్నారు. లక్షలాదిమంది పేద బడుగు బలహీన వర్గాలకు గృహాలు నిర్మించడంతోపాటు లక్షలాదిమంది విద్యార్థులకు బాసటగా నిలిచిందన్నారు. అనంతపూర్ జిల్లాలో బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణ్ దుర్గం ప్రాంతాల్లో ఆస్పత్రిలో ఏర్పాటుచేసి రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో కరోనా రోగులకు ఉచితంగా వైద్యాన్ని అందజేసి వారు ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను అభివృద్ధి చెందడానికి సమస్త చేస్తున్న కృషి మరువలేనిదని కొనియాడారు. ఆర్ డి టి సంస్థ చేస్తున్న అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఎఫ్ సి ఆర్ ఎన్ పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. అందులో భాగంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆర్డిటి సంస్థను కాపాడుకుందాం అనే స్లోగన్ తో ర్యాలీ నిర్వహించి నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 సంవత్సరంలో ఆర్డిటి సంస్థను స్థాపించి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. బుక్కరాయసముద్రంలో మూగ, చెవిటి బాధపడుతున్న వికలాంగులకు ప్రత్యేక వైద్యాన్ని అందించడంతోపాటు వారు చదువుకోవడానికి పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అనంతపురం జిల్లాను క్రికెట్ హబ్ గా మార్చడానికి ఆర్డిటి సమస్త కృషి చేస్తుందన్నారు. కోవిటి సమయంలో లక్షలాదిమంది ప్రజల ప్రాణాలను ఆర్డిటి నమస్తే కాపాడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఆర్డిటి సంస్థ గురించి బాగా తెలుసునని మే 2న అమరావతి జరిగే సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా వస్తున్నారని ఎఫ్ సి ఆర్ ఎ గురించి అక్కడ మాట్లాడి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ కోసం వారికి వినత పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.







## తీగలేరు 5 కాలువ కోసం

# సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



**పుల్లలచెరువు-నవభూమి:** మండల కేంద్రంలోని మండలం పరిషత్తు కార్యాలయంలో మంగళవారం కందుల వెంకటయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది, ఈ సందర్భంగా వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు 5 సాధన సమితి సభ్యులు రైతు సంఘం నాయకులు టి సి హెచ్ చెన్నయ్య , జీ వి గురునాథంలు తీగలేరు కాలువ ఆవశ్యకత గురించి, మాట్లాడుతూ ప్రకాశము జిల్లాలో అత్యంత వెనుకబడిన పుల్లల చెరువు ప్రాంతములోని భూగళ జలాలు అడుగంటి, బోళ్లు ఎండి పోయి సాగు, త్రాగు నీటి కొరకు తీవ్రమైన ఇబ్బంది.. -గా యున్నది. కేవలము వ్యవసాయమే ఆధారమైన మండల ప్రజలు సాగు నీరు లేక వ్యవసాయము సంక్షోబంలో పడింది. అంతేగాక 45 గ్రామాల ప్రజలకు త్రాగు నీరు లేక ట్యాంకర్లలో సరఫరా -అందించ వలసి వస్తుంది. ఈ పరిస్థితులను అధిగమించవలనంటే పూల సుబ్బయ్య వెలిగొండ పాజెక్టులో అంతర్భాగమైన తీగలేరు 5 -కాలువ యర్రగొండ పాలెం మండలం వీరాయపాలెం దగ్గర ఆగిపోయినది. దానిని పొడిగించి పుల్లలచెరువు మండలంలోని చిన్నకండతీరులో కలిపిన చో పుల్లలచెరువు మండల రైతులకు సాగునీరు, ప్రజానీకానికి త్రాగునీరు లభించును. అదేవిదముగా భూగర్భ జలాలు నీటి మట్టము-పెరిగి బోర్లు పని చేయును.ఆనాటి తెలుగుదేశము ప్రభుత్వము 21-10-2013 లోనే సర్వే కు అనుమతి మంజూరు చేసినది. అలాంటి పరిస్థితులలో శాశనసభ= ఎన్నికలు సమీపించటమువలన సదరు -5 సర్వే ఆగి పోయినది . తదుపరి ప్రభుత్వము ఈ కాలువను తలుచుకోలేదు. మరలా తెలుగు దేశము ప్రభుత్వ వచ్చి దాదాపు సంవత్సరము కావస్తున్నది. కాన సమగ్రసర్వే నిర్వహించి అవసరమైన నదులు కీటాయించి యుద్ధ పోతి పదికన పూర్తి చేయవలెను.తోగతీరు -5 కాలువ ఆవశ్యకత గురించి గత 10 రోజులనుండి మారైతు సంఘము ఆద్వర్యములో రాజకీయాలకు అతీతంగా మండంలం లోని ప్రతి గ్రామము నుండి పోస్టు కార్డు ఉద్యమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి - వర్యులు విజ్ఞప్తి చేస్తు న్నాము.కాన మండల ప్రజాపరిషత్ వారు సర్వసభ్యసమా వేశములో ఎంపీపీ ,ఎంపీటీసీ,సర్పంచులు,అందరూ కలిసి తీర్మానము చేసి సంతకాలు చేసి ఎంపీడీవో శ్రీనివాసరావుకి అందజేశారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి ఈ సమస్య తీసుకెళ్తానని అన్నారు....ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి సభ్యులు సీనియర్ నాయకులు చెన్నయ్య గోపవరపు

# మాజీ సైనికుల ఆత్మీయ కలయక

**బాపట్ల - నవభూమి :** గిద్దలూరు మాజీ సైనికుల అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించటమే కాకుండా, సెంట్రల్ డివిజన్ కో ఆర్డినేటర్ గా సమర్థవంతమైన బాధ్యతలు నిర్వహించిన మెకనబోయిన గురు ప్రసాద్ ఈరోజు బాపట్ల లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు ను మర్యాదపూర్వకంగా కలిసి సెంట్రల్ డివిజన్ లో మాజీ సైనిక సంక్షేమ సంఘాలు బలోపేతానికి తీసుకోవలసిన నిర్ణయాలు మరియు మాజీ సైనికుల మరియు కుటుంబ సభ్యుల సంక్షేమం గురించి అనుసరించవలసిన పటిష్ఠమైన విధానాలపై చర్చించారు. అనంతరం తన మిత్రులైన డోర్నాల మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ యాదవ్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త షేక్ అబ్దుల్ మజీద్ లతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు ను దుశ్శాలువాతో సన్మానించారు. సెంట్రల్ డివిజన్ కో ఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క సెంట్రల్ డివిజన్ ఉపాధ్యక్షులు గా నియమింపబడిన తరువాత మొదటిసారి బాపట్ల కు విచ్చేసిన మేకనబోయిన గురుప్రసాద్ ను రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సమక్షంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి ఆధ్వర్యంలో దుశ్శాలువాలతోను మరియు పూలమాలలతోనూ ఘనంగా సన్మానించిన బాపట్ల అసోసియేషన్ మాజీ సైనికులు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు సి హెచ్ వి కృష్ణా రావు, అబ్దుల్ రజాక్, రుక్మధర రావు, పూరిబండి సాంబశివరావు, కోకి ధర్మా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.





## అంగన్వాడీలకు కుళ్లిన గుడ్లు, సైజు లేని గుడ్లు సరఫరా

**ఆగ్రహం వ్యక్తం చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**రహమత్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**






**అనంతపురం ఏప్రిల్ 29 నవభూమి** అంగన్వాడి కేంద్రాలకు కుళ్లిన గుడ్లు, సైజు లేని గుడ్లు సరఫరా చేస్తున్న సంఘటనపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీరియస్ అయ్యారు. ఇవాళ నగరంలోని రహమత్ నగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ గుడ్లు, చిక్కీల నాణ్యతను పరిశీలించారు. అయితే ఇందులో సగం పైగా గుడ్లు సైజు లేనివి ఉన్నట్లు గుర్తించారు. అలాగే కుళ్లిన గుడ్లు కూడా ఉన్నట్లు తేలింది. మరోవైపు చిక్కీల నాణ్యత కూడా సరిగా లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలు ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతారా అంటూ ఫైర్ అయ్యారు. వీటిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరును నమోదు చేయకపోవటాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఎందుకిలా చేస్తున్నారంటూ అక్కడున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీల్లో పిల్లలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు బెస్త అంజి, పద్మ, సాదిక్, ఆయా సాబ్, సనా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ అండగా మేమున్నాం..

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం ఏప్రిల్ 29 నవభూమి** ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగిపోయిన అంశం నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను కలిశారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఆర్డీటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మాంఛో ఫెర్రర్‌ను కలిసి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) రెన్యూవల్ కాకపోవడంపై చర్చించారు. గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలంటిని తెలుసుకున్నారు. ఆర్డీటీలో ఇప్పటి వరకు నిధులు లేని కారణంగా ఆగుతున్న సేవా కార్యక్రమాలు గురించి ఆరా తీశారు. ఆర్డీటీ సంస్థకు జిల్లాకు ఒక వరం లాంటిందని ఈ విషయంలో సంస్థకు మేము అండగా ఉంటామని మాంచూతో దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇప్పటికే జిల్లా ఎమ్మెల్యేలంతా చర్చించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుని కలుస్తున్నట్టు వివరించారు. మే 2న ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఆయన దృష్టికి ఆర్డీటీ అంశాన్ని తీసుకెళ్తామని దగ్గుపాటి అన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయి ఆ సంస్థ నిధులు యధావిధిగా వచ్చే వరకు తాము విశ్రమించమని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.ఎం. భాష టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన వివరాలు



**అద్దంకి, ఏప్రిల్ 29 (నవభూమి)** విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారు. వారి పర్యటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఉదయం 10:00 గంటలకు, శింగరకొండ రోడ్డులో నూతనంగా నిర్మించనున్న అగ్నిమాపక కార్యాలయానికి మంత్రివర్యులు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం, ఉదయం 10:30 గంటలకు, ఎన్ఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి వారు శంకుస్థాపన చేస్తారు.ఉదయం 11:00 గంటలకు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం కానున్నారు. మే 2న అమరావతిలో జరగనున్న రాజధాని పునఃనిర్మాణ ప్రారంభ వేడుక సన్నాహాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశం ఎన్ఎస్పీ కార్యాలయ ఆవరణలో జరుగుతుంది.ఉదయం 11:30 గంటలకు, ఎన్ఎస్పీ కార్యాలయ ఆవరణలోనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను మంత్రి నిర్వహిస్తారు. ఈ వేదిక ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయం తెలిపింది.



# డ్రెయిన్లకు మహర్దశ

**కైకలూరు, నవభూమి :** వర్షాకాలంలో ముంపు నివారణ లేకుండా ముందస్తుగా డ్రెయిన్ల ప్రక్షాళనతో సమస్య పరిష్కారానికి అడుగులు వేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో డ్రెయిన్ల మరమ్మతులు నిర్వహించకపోవడంతో గతేడాది వచ్చిన వరదల్లో అనేక గ్రామాలు, రోడ్లు, చేపల చెరువులు ముంపు బారిన పడ్డాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని టీడీపీ ప్రభుత్వం డ్రెయిన్ల ప్రక్షాళనకు నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం ఇచ్చిన నిధులు సరిపోక పోయినా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలతో ప్రత్యేక కమిటీ సభ్యులు ముందుకొచ్చి ఎక్కడికక్కడే డ్రెయిన్లను ప్రక్షాళన చేస్తున్నారు. కైకలూరు నియోజకవర్గంలోని 20 కిలోమీటర్ల పొడవున ఉన్న పుల్లవా డ్రెయిన్, 26 కిలోమీటర్ల పొడవున ఉన్న పెదకొమ్మిలేరు డ్రెయిన్ అభివృద్ధి పనులను చేపట్టారు. వీటి ప్రక్షాళన కోసం రూ.40 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కామినేని సొంత నిధులతో పంటు కొనుగోలు చేయడంతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. కాలువ మధ్యలో పంటు పైన ఎక్స్‌కవేటర్లను ఏర్పాటు చేసి డ్రెయిన్లలో పేరుకుపోయిన కిక్కిస, తూడును పూర్తిస్థాయిలో తొలగించారు. పుల్లవా డ్రెయిన్‌లో దిగువ ఉప్పుటేరు నుంచి ఎగువకు 12 కిలోమీటర్ల పొడవునా కిక్కిస తొలగించడంతో ఉప్పుటేరులో పోటుకు నీరు ఎగువ కు పారుదల అవుతుంది. గతంలో ఎప్పుడూ ఇలా నీరు ఎదురు రావడం చూడలేదని ఆయా ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏలూరు రూరల్ మండలం టిడిపి క్లస్టర్ కో ఇన్చార్జిగా యువనేత మోరు విజయరామరాజు

### గుడివాక లంక గ్రామానికి చెందిన యువనేత మోరు విజయరామరాజుకు కో కస్టర్ట్ ఇంచార్జ్ బాధ్యతలు



**దెందులూరు ఏప్రియల్ 29 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని ఏలూరు రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి మరింత పార్టీ ప్రతిష్టకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ యువ నేత ఏలూరు రూరల్ మండలం గుడివాకలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నేత మోరు విజయరామరాజును ఏలూరు రూరల్ మండలం కో క్లస్టర్ ఇంచార్జిగా నియమించడం అభినందనీయమని దెందులూరు నియోజకవర్గం మహిళ నాయకురాలు కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి శుభాకాంక్షలు తెలిపారు

# నాలుగో తేదీ నుండి కొవ్వలిలో పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర




**దెందులూరు ఏప్రిల్ 29 నవభూమి** దెందులూరు మండలం కొవ్వలి గ్రామపంచాయతీ పరిధిలోని దెందులూరు జాతీయ రహదారి కి వెళ్లే రోడ్డులో ఉన్న గ్రామ దేవత చల్లని తల్లిగా పేరుపొందిన పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మే 4వ తేదీన అంగరంగ వైభవంగా కొవ్వలి గ్రామంలో నిర్వహిస్తున్నామని పుంతలో ముసలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కొవ్వలి గ్రామ ప్రముఖులు ఆలపాటి రామకృష్ణ తెలిపారు. ఈ ఉత్సవాలకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారని నాలుగో తేదీ ఉదయం 11 గంటల నుండి పుంతలో ముసలమ్మ తల్లి ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలపాటి రామకృష్ణ తెలిపారు

# మాడుగుల మండలంలో టీడీపీ గ్రామ కమిటీలు ఏర్పాటు



**మాడుగుల ఏప్రిల్ 29 నవభూమి :** మండలం లోని టీడీపీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా 4 గ్రామాలకు గ్రామ కమిటీలు నియమించారు. మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు సమక్షం లో ఈ గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. మండలం లోని జాలంపల్లి , సత్యవరం జంపెన , ఎల్.పొన్నవోలు గ్రామాల్లో పార్టీలు ఏర్పాటు చేసి గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ గ్రామ కమిటీలు మండల టీడీపీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు , మండల కార్యదర్శి ఉండూరు దేముడు ఆధ్వర్యం లో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయానికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు విరాళం

**మాడుగుల ఏప్రిల్ 29 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి స్టీల్ ప్లేట్లు గ్లాసులు మంగళవారం విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వేమన రామారావు జ్ఞాపకార్థం ఆయన మనవడు ఆలయానికి 100 స్టీల్ ప్లేట్లు , 100 స్టీల్ గ్లాసులు విరాళంగా అందజేశారు. పేపర్ ప్లేట్స్ , వాటర్ పాకెట్స్ వాడటం వలన ఆరోగ్యరీత్యా క్రమేణా ఆపాలనే ఉద్దేశం తో , ఆలయ గుమాస్తా పి. లోవరాజు ప్రోత్సాహం తో వీటిని అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మండల సతీష్ తెలిపారు. అనంతరం ఆయన ను అభినందించారు.



## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన

# సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు

- ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని కోరిన నాయకులు
- ఆర్డీటీకి ఎఫ్.సిఆర్ఏ రెన్యూవల్ గురించి చర్చించిన నాయకులు
- ఆర్డీటీ కోసం నా వంతు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం ఏప్రిల్ 29నవభూమి** సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. మంగళవారం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఉన్న ఎమ్మెల్యేని కలిసి ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం కారణంగా జరుగుతున్న నష్టాన్ని వారు వివరించారు. సేవ్ ఆర్డీటీ కన్వీనర్ షకీల్ షఫీతో పాటు వైసీపీ, సీపీఎం ఇతర పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల గురించి చర్చించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటీ పేరుతో ఒక జాయింట్ యాక్షన్ కమిటీ వేశామని షకీల్ షఫీ, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ వివరించారు. ఆర్డీటీ సంస్థకు నిధులు ఆగిపోతే ఈ ప్రభావం కొన్ని వేల మందిపై ఉంటుందని అందుకే ఎన్డీఏ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి సానుకూలంగా స్పందించారు. జిల్లాలో ఎమ్మెల్యేలంతా ఈ విషయం మీద మాట్లాడుతున్నామని రేపు ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పరిస్థితిని తెలియజేస్తామన్నారు. మే2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని ఈ సమయంలో ముఖ్యమంత్రి ద్వారా ఆర్డీటీ గురించి చెబుతామన్నారు. ఒకవేళ ప్రధాని పర్యటనలో అది కుదరకపోతే ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ద్వారా కేంద్రం దృష్టికి అంశాన్ని తీసుకెళ్తామన్నారు. ఆర్డీటీ కోసం నా వంతు ప్రయత్నం కచ్చితంగా ఉంటుందని ఇందుకోసం ఢిల్లీ వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కొగటం విజయ్ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కాంగ్రెస్ నేత దాదా గాంధీ, కార్పొరేటర్ గౌస్ బెగ్, డిస్కవరీ అనిల్ కుమార్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార సరిపూటి రమణ, తెలుగుయువత ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, టీడీపీ నాయకులు ఇసాక్, సిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాకు ఆర్డిటి సంస్థ ఒక వరం

- జిల్లా గ్రంథాలయానికి ఎనలేని కృషి చేసిన ఆర్డిటి
- మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్



**అనంతపురం ఏప్రిల్ 29 నవభూమి** అనంతపూర్ జిల్లాలో ఆర్ డి టి సంస్థ ఎంతోమందికి సేవలందిస్తోందని మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దీన్ తెలిపారు. ఆర్ డి టి సంస్థకు నిధుల నిలిపివేత పై నేడు గౌస్ మొద్దీన్ తన కార్యాలయం నందు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 56 సంవత్సరాలుగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో విద్యకు, ఆరోగ్యానికి, పేదరిక నిర్మూలనకు ఆర్ డి టి సంస్థ కృషి చేసిందన్నారు. ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసిన ఘనత ఆర్డిటి సంస్థకి దక్కుతుందన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తుందని పేర్కొన్నారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ లో ఆర్ డి టి ఆసుపత్రి ద్వారా ఉచితంగా చికిత్స అందించడం ద్వారా ఎంతోమంది లబ్ధి పొందాలని తెలిపారు. కరోనా సమయంలో వేల మందికి ఉచితంగా చికిత్స అందించి ఎన్నో వందల ప్రాణాలు కాపాడిన ఘనత ఆర్డిటి సంస్థదే అని పేర్కొన్నారు. తాను గ్రంథాలయ చైర్మన్ ఉన్న సమయంలో అనంతపురంలో డిజిటల్ గ్రంథాలయం కోసం ఆర్డిటి సంస్థ కోటి 50 లక్షల రూపాయలు అందించిందన్నారు. ఆర్డిటి సహకారంతో డిజిటల్ గ్రంథాలయాన్ని పూర్తి చేశామని తెలిపారు. అలాగే ఒడిసిలో ఆర్డిటి సహకారంతో 20 లక్షల రూపాయలతో గ్రంథాలయాన్ని నిర్మించామన్నారు. ఆర్ డి టి సహకారంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నో పాఠశాలలు కళాశాలలో నిర్మించారన్నారు. కొన్ని లక్షల మందికి ఆర్డిటి తన సహాయ సహకారాలు అందించిందని గుర్తు చేశారు. ఆర్ డి టి సంస్థ పై కేంద్ర ప్రభుత్వం విధించిన జీవోను రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరారు. తమ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి ఈ సమస్య తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తామని గౌస్ మొద్దీన్ పేర్కొన్నారు.

## మోడీ అమరావతి పర్యటనకు

# అన్నిరకాలు చర్యలు తీసుకోవాలి





**బాపట్ల - నవభూమి :** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మే 2వ తేదీ అమరావతి పర్యటన సందర్భంగా హాజరయ్యే ప్రజలను సురక్షితంగా తరలించడానికి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులు ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి ప్రధానమంత్రి అమరావతి పర్యటన నేపథ్యంలో ప్రజలను తరలించడానికి తీసుకోవలసిన చర్యల పై మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారు లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి 16వేల మంది ప్రజలను అమరావతి కార్యక్ర మానికి తరలించడానికి తీసుకోవాలన్నారు. జిల్లా నుండి ప్రజలను తరలించడానికి రవాణా సౌకర్యం కోసం 350 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అమరావతి కార్యక్రమానికి వెళ్లే బస్సుల్లో 50 శాతం మంది మహిళలు 50 శాతం పురుషులకు సీట్లు కేటాయించాలని ఆయన చెప్పారు. ప్రజలను తరలించ డానికి ఏర్పాటుచేసిన బస్సులను 1వ తేదీ రాత్రికి అధికారులు కేటాయించిన ప్రాంతాలకు చేరుకో వాలని ఆయన చెప్పారు. గ్రామాల నుండి బస్సులు 2వ తేదీ ఉదయం 9 గంట లకు బయలుదేరే విధంగా అన్ని రకాలు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు మధ్యాహ్నం 12 గంటలకు అమరావతికి చేరుకో వాలని ఆయన చెప్పారు. అమరావతి కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్ ల్లో మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సహాయకులుగా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. అమరావతి కార్యక్రమానికి తరలి వెళ్లే ప్రజలు తిరిగి వారి గ్రామాలకు వచ్చే వరకు కూడా అధికారులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అమరావతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజన సౌకర్యాలు, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్త కుండా వెళ్లే మార్గాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలసమాచారాన్ని తెలుసుకోవాలనిఅధికారులకు ఆయన చెప్పారు. జిల్లా నుండి ప్రధానమంత్రి పర్యటనకు వెళ్లే వాహనాలు గుంటూరు కాజా టోల్ ప్లాజా మీదుగా వెస్ట్ బైపాస్, కొండవీటివాగు, వెలగపూడి పార్కింగ్ ప్రదేశానికి వెళ్లాలని ఆయన చెప్పారు. జిల్లాలో మే 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయడానికి అధికారు లు చర్యలు తీసుకో వాలని ఆయన చెప్పారు. ఈనెల 30వ తేదీన పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సొమ్మును బ్యాంకులో డ్రా చేసుకొని భద్రపరు చుకోవాలని ఆయన చెప్పారు. పెన్షన్ల పంపిణీలో లోటు పాట్లకు తావు లేకుండా సక్రంగా పంపిణీ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, జిల్లా రిజిస్ట్రార్ సాయి తేజ, జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్ , జిల్లారవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలోఎత్తిపోతల పథకాలకు వెంటనే మరమ్మతులు చేయాలి



**బాపట్ల - నవభూమి :** మంగళవారం బాపట్ల నియోజకవర్గం శాసన సభ్యులు వారి క్యాంప్ కార్యాలయంలో ఐడీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలకు వెంటనే తగిన మరమ్మత్తులు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదేవిదంగా నూతన ఎత్తిపోతల పథకాలకు తగిన ప్రత్తిపాధనలు సిద్ధం చేయాలని తెలియచేసారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పూర్తిగా విస్మరించి రైతులకు తీవ్ర అన్యాయం చేసారు అని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రైతుల కనీస అవసరాలు తీర్చడానికి నడుం బిగించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ బాగ్య లక్ష్మి, డి.ఈ.ఈ సిరాజ్ అహ్మద్ , వేగేశన కిషోర్ రాజు,మాజీ బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ



**ఆత్మకూరు నవభూమి, ఏప్రిల్ 29 :** ఆత్మకూరులో మే 1న సీఎం పర్యటన సందర్భంగా ముందస్తు భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కలెక్టర్లు పర్యవేక్షించారు. సీఎం పర్యటించే ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ పర్యటించి పలు సూచనలు చేశారు. మంగళవారం ఉదయం ఆత్మకూరుకు విచ్చేసిన కలెక్టర్, ఎస్పీ ఆత్మకూరు బీసీ గురుకుల పాఠశాల వద్ద హెలిపాడ్, పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాట్లను, నారంపేట ఎంఎస్ఎంఈ పార్కు వద్ద పైలాన్ ఆవిష్కరణ, సభ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి, భద్రతాపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు కలెక్టర్, ఎస్పీ పలు సూచనలు చేశారు. నెల్లూరుపాలెం గిరిజన కాలనీ వద్ద సీఎం స్వయంగా వెళ్లి పింఛన్ అందజేసే ఇంటిని, గిరిజనకాలనీని కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నారంపేట ఎస్ఎంఈ పార్క్ - నెల్లూరుపాలెం మధ్యలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద భవన నిర్మాణ కార్మికులతో సీఎం మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకుంటారు. ఈ ప్రాంతాన్ని కూడా అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటన ప్రదేశాల్లో ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆనంద్ బాధ్యతలు అప్పగించారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు సహకరిస్తూ వారి సూచనల మేరకు సీఎం పర్యటన ప్రాంతాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్, పరిశ్రమలశాఖ జిఎం మారుతీప్రసాద్, ఆర్అండ్‌బి ఎస్ఈ గంగాధర్, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దారును సన్మానించిన టీడీపీ నాయకులు



**పుల్లలచెరువు** మండల కేంద్రంలో నూతన తహసిల్దారుగా కె. వెంకటేశ్వ రావు బాధ్యతలు చేపట్టారు. పొన్నలూరు డీటీగా పనిచేస్తూ పదోన్నతపై పుల్లల చెరువు తహసీదారుగా వచ్చారు ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ ను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్. ఆర్యవైశ్య నాయకులు గజ్వల్లి భాస్కర్ రావు. కే ఆంజనేయులు. జనసేన పార్టీ నాయకుడు డి వెంకటేశ్వరరావు.

# సైనికుడు కాసాని లక్ష్మణరావు పార్ధేవదేహానికి ఘనంగా నివాళులు

**తాండ్ర సాంబశివరావు**



**బాపట్ల - నవభూమి :** సిక్కిం రాష్ట్రంలో సర్వీస్ చేస్తూ అనారోగ్య కారణాలతో పరమపదించిన బాపట్ల జిల్లా నందిరాజు తోట గ్రామానికి చెందిన సైనికుడు కాసాని లక్ష్మణరావు పార్ధేవదేహానికి ఘనంగా నివాళులు జోహార్లు అర్పించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, దేశానికి సేవలు అందిస్తూ చిన్న వయసులోనే అనారోగ్య కారణాలతో పరమపదించటం బాధాకరం అని తన బాధను వ్యక్త పరిచారు. స్వర్గీయ సైనికుడు కాసాని లక్ష్మణరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. కాసాని లక్ష్మణరావు కు జోహార్లు భారతమాతకు జేజేలు పలికారు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు సి హెచ్ వి కృష్ణా రావు, ఏమినేని చిన తిరుపతి రావు, యం కొండల రావు, కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, వెంకట కృష్ణా రెడ్డి, ఉమ్మారెడ్డి కృష్ణ, బొలగాని శ్రీనివాసరావు, అద్దంకి రమేష్, వుడా నాగరాజు, సూరగాని రమేష్, కోకి ధర్మా రెడ్డి, వూరిబండి సాంబశివరావు, ఎస్బిఐ ఖలీల్, సి కే రావు, మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు: ఎస్పీ

**బెలగాం, నవభూమి :** ఫిర్యాదుల పరి ష్కారంలో అలసత్వం లేకుండా త్వరితగతిన పరిష్కరిం చాలని ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి ఆదేశించారు. సోమవా రం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యం లో పీజీఆర్ఎస్ నిర్వహించారు. మొత్తం 10 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు. త్వరితగతిన ఫిర్యాదులు పరి ష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు. డీసీఆర్బీ సీఐ ఆదాం, సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా గ్రీవెన్‌లో.స్థానిక కలెక్ట రేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో పలువు రు వినతిపత్రాలు సమర్పించారు. బాలగుడబ గ్రామం లోని లంకెల చెరువు ఆక్రమణదారులపై చర్యలు చేప ట్టాలని సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పి.అప్పారావు వినతిపత్రం అందజేశారు. కురుపాం మండలం లండగొల్లిగూడ గ్రామంలో మినీ అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయాలని ఇందిరమ్మ వినతిపత్రం అందించారు. గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడి, వండిడి గ్రామాలకు ఆశ వర్కర్ పోస్టును భర్తీ చేయాలని కోరుతూ కె.రవి వినతిపత్రం అందజేశారు.ఐటీడీఏ పీజీఆర్ఎస్‌కు 33 వినతులుస్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఇన్‌చార్జి పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరష్కార వేదికకు 33 వినతులు వచ్చాయి. వితంతు పింఛన్ ఇప్పించాలని మెలియాపుట్టి మండలం గొడ్డ గ్రామానికి చెందిన పెద్దింటి పోలమ్మ కోరింది. ఎగువ దొండమానుగూడ గ్రామంలో తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు పీవోను కోరారు.



## దాహం తీర్చండి వన్యప్రాణులు ప్రాణాలు కాపాడండి

### పంచాయితీ కార్యదర్శి శ్రీలత

**మద్రిపాడు నవభూమి** ఒకపక్క సూర్యుడు సుర్రమంటున్నాడు మరోపక్క నీళ్లు లేక వన్యప్రాణులు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఎండలు మండుతున్నాయి భానుడి ప్రతాపానికి మూగజీవాలు అల్లాడుతున్నాయి. అడవుల్లో నీటి వనరులు ఎండిపోతుండడంతో జంతువులు దప్పికతో అలమటిస్తుంటాయి. ఈ క్రమంలో వన్యప్రాణుల సంరక్షణకు వేసవి నేపథ్యంలో మూగజీవుల దాహార్తిని తీర్చడానికి ఓ ఆపన్న హస్తం ఆదుకుంది జాతీయ రహదారి వెంబడి మద్రిపాడు నుండి బద్వేల్ మీదుగా గంగుంట వరకు ఐదు సిమెంట్ తోట్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ సహాయంతో అమృత దార కురిపిస్తూ గత 5సంవత్సరాలు గా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మూగజీవులకు దాహం తీర్చుతున్న మద్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి సచివాలయం పంచాయితీ కార్యదర్శి శ్రీలతకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు

## మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్



**మాడుగుల ఏప్రిల్ 29 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి అంబులెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.చంద్రశేఖర్ సోమవారం తెలిపారు.ఎంపీపీ వెంకట రాజారాం ఆధ్వర్యం లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆసుపత్రి మెయింటెనెన్స్ కోసం ఆసుపత్రి అభివృద్ధి నిధులు కేటాయించడానికి ప్రత్యేక ఆమోదం ఉండాలని తెలిపి ,అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పై చర్చించారు.

## అద్దంకిలో మానవత్వం వెల్లివిరిసింది

### కుమార్తె పుట్టినరోజున నిరుపేదలకు ఉచిత భోజనం






**అద్దంకి, ఏప్రిల్ 29(నవభూమి)** అద్దంకి పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో కొంగపాడు గ్రామానికి చెందిన గుడిపాటి రామకృష్ణ తన కుమార్తె నాగ తేజశ్రీ 11వ పుట్టినరోజును పురస్కరించుకుని నిరుపేదలకు ఉచితంగా కడుపునిండా భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉదయం టిఫిన్‌తో మొదలుకొని మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం వరకు అన్నా క్యాంటీన్‌లో అన్నార్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గుడిపాటి రామకృష్ణ స్వయంగా నిలబడి పేదలకు వడ్డించి వారి ఆకలి తీర్చారు.తమ కుమార్తె పుట్టినరోజును ఇలాంటి మంచి కార్యక్రమంతో జరుపుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేదలకు ఉచిత భోజనం ఏర్పాటు చేసిన రామకృష్ణ దాతృత్వాన్ని పలువురు అభినందించారు. ఇలాంటి మంచి పనులు సమాజంలో మానవత్వాన్ని నింపుతాయని పలువురు కొనియాడారు.

## సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిటీ హెల్త్ అధికారులు నిరవధిక సమ్మె

**బాపట్ల - నవభూమి :** వైద్య ఆరోగ్య శాఖలోని గత 2 సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎమ్ కింద సిహెచ్‌ఒలుగా పని చేస్తున్నామని మాకు జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. 6 సంవత్సరాలు దాటిన సిహెచ్‌ఒలను క్రమంబద్ధికరించాలని ఎన్‌హెచ్‌ఎమ్‌లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. ఆర్థికమైన ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌లను తీర్చే వరకు శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీర ప్రతాప్, త్రినయని, ఎస్ఎన్ రాజు, రాజా కృపానిధి, రత్నకుమారి తదితరుల పాల్గొన్నారు.




# తెలుగుజాతి ప్రతీక, ఆత్మగౌరవం అమరావతి

- చరిత్రలో నిలిచేలా ప్రధానికి స్వాగతం
- రాజధాని కోసం ఇంటికొకరు కదలిరండి
- ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిలదీశారు
- మీ పోరాటం ఐక్యత వృధా కాలేదు
- తాడికొండ సభలో ఎమ్మెల్యే ఏలూరి
- రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం అడుగులు







**అమరావతి, ఏప్రిల్ 29 (నవభూమి)** అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవం ఆత్మగౌరవ ప్రతీకాని అమరావతి కోసం మీరు చేసిన త్యాగం వృధా కాలేదని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధాని మోదీ పర్యటన విజయవంతం కోసం అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం సందర్భంగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులుగా ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీకి అఖండ స్వాగతం పలికాలని పిలుపునిచ్చారు. ఈ మహా యజ్ఞానికి ఇంటికి ఒకరు చొప్పున కదిలి వచ్చి ప్రధానికి జేజేలు పలకాలన్నారు. రాక్షస పాలనలో రాజధాని కోసం మీరు పోరాడిన తీరు అమోఘం అన్నారు. మొక్కవోని దీక్షతో ఐక్యంగా రాజధాని అమరావతి కోసం అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యద్భుత ఆలోచనలు ప్రతిభ ముందు చూపుతో మళ్లీ రాజధాని పునర్మాణానికి పూనుకున్నారని పేర్కొన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం చంద్రన్న చేస్తున్న యజ్ఞానికి అందరూ కలిసి రావాలన్నారు.రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి మళ్లీ దొంగలు ముష్కరులు సైకోలు ప్రయత్నిస్తున్నారని వారికి బుద్ధి చెప్పే విధంగా ప్రధానమంత్రి మోదీ కి స్వాగతం పలకాలన్నారు. గత ఐదేళ్లలో జగన్ అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఆపివేసి రాష్ట్ర అభివృద్ధి అడ్డుకున్నాడని ధ్వజమెత్తారు.అమరావతి రాజధాని నిర్మాణానికి ముఖ్య మంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం తో రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీకి పలికే స్వాగతం దేశ చరిత్రలో నిలిచేలా ఉండాలన్నారు. ప్రపంచం మొత్తం అమరావతి వైపు చూసేలా చంద్రన్న అమరావతిని రూపుదిద్దనున్నారని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.

### ప్లాట్లను పొందిన పరిశ్రమల నిర్వాహకులు

# యూనిట్లను వెంటనే ప్రారంభించాలి


- పరిశ్రమల నిర్వాహకులు ముందుకు వచ్చి వెంటనే తమ యూనిట్లను ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం, ఏప్రిల్ 29 : నవభూమి** రాయదుర్గం టెక్స్ టైల్ పార్క్ లో ప్లాట్లను పొందిన పరిశ్రమల నిర్వాహకులు యూనిట్లను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాయదుర్గం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమావేశపు మందిరంలో రాయదుర్గంలోని టెక్స్టైల్ పార్క్ లో ప్లాట్లను పొంది గార్మెంట్ పరిశ్రమలను స్థాపించని యూనిట్ దారులతో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెక్స్టైల్ పార్క్ లో ప్లాట్లను పొందిన పరిశ్రమల నిర్వాహకులు తమ యూనిట్లను స్థాపించడం చాలా కాలముగా పెండింగ్ లో ఉన్నదని, ఇక గడువు పొడిగింపు జరగదని, కావున ప్లాట్లు పొందిన వారు వెంటనే తమ పరిశ్రమలను టెక్స్టైల్ పార్కులో స్థాపించడం ప్రారంభించాలని ఆదేశించారు. ప్లాట్ లను పొందినా యూనిట్లను ప్రారంభించిన యూనిట్ దారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారు నిజంగా పరిశ్రమలను స్థాపించే ఉద్దేశ్యం కలిగి ఉన్నారా లేదా కనుక్కొని ఒక నివేదికను సమర్పించాలని జిల్లా చేనేత మరియు చౌళి జౌళి శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్లాట్లు పొందిన యూనిట్ నిర్వాహకులు నిజముగా యూనిట్లను స్థాపించదలచినచో కొన్ని షరతులకు లోబడి ఒక అఫీడవిట్ సమర్పించి ఒకటి లేదా రెండు నెలల గడువును పొందాలని, గడువులోగా పరిశ్రమలను స్థాపించుట జరగనిచో ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పొడగింపు మంజూరు చేయడం జరగదని, వారి ప్లాట్లను వెంటనే రద్దు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ రేటు మరియు పార్కులో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని నియమాలను అనుసరించి అనుసరించి పార్కులో ప్లాట్లు యొక్క ధరలు నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయదుర్గంలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఎన్నో కష్టాలకు ఓర్చి ప్రభుత్వ అనుమతులు పొంది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తక్కువ ధరకు ప్లాట్లను కేటాయించడం జరిగిందని, కానీ సదరు ఉద్దేశమును నెరవేర్చేందుకు రాయదుర్గం పరిశ్రమల నిర్వాహకులు ఎటువంటి చర్యలు తీసుకోనందున పార్కు యొక్క ఉద్దేశ్యం నెరవేరడం లేదన్నారు. పరిశ్రమల నిర్వాహకులు ముందుకు వచ్చి వెంటనే తమ యూనిట్లను వారు పొందిన ప్లాట్ లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. యూనిట్లను ప్రారంభించక పోతే సదరు ప్లాట్లను రద్దుచేసి ఇతర ప్రాంతాల నుంచి ఇతర పరిశ్రమల నిర్వాహకులతో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు..ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు,చేనేత జౌళి శాఖసహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుహానా సోనీ,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, అహుడ అధికారులు, రాయదుర్గం టెక్స్టైల్ పార్కు నందు ప్లాట్లు పొందిన గార్మెంట్ పరిశ్రమల నిర్వాహకులు మరియు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నరు.

# మీడియా ప్రతినిధుల సహకారం మరువలేను

**బాపట్ల - నవభూమి :**మీరు చూపిన ప్రేమ, ఆదరాభిమానాలు ఎప్పటికీ మరువలేనివని జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి, సహాయ సంచాలకురాలు కె సుభాషిణి అన్నారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందుతున్న సహాయసంచాలకురాలు సుభాషిణికి మీడియా ప్రతినిధులు స్థానిక డిఐపిఆర్ఓ కార్యాలయంలో మంగళవారం అభినందన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. శాలువలు, పుష్పగుచ్చాలతో ఆమెను మీడియా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కృష్ణానది వరద విపత్తు సమయములో బాపట్ల జిల్లాలో సమర్థంగా పనిచేయడం విజయమేనని సహాయ సంచాలకురాలు చెప్పారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సహకారం మరిచిపోలేనన్నారు. వారి సహకారంతో ఇంతకాలం బాపట్ల జిల్లాలో పనిచేయగలిగానన్నారు. బాపట్ల జిల్లాలో ఎన్నికల నిర్వహణ, తుపాను సమయంలోనూ ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మీడియా ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఆ సమయంలో మీ సహకారంతోనే ముందుకు సాగామన్నారు. మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలోను వారు ఎంతో సహకారం అందించారన్నారు. ఒక అధికారిగా గాకుండా ఒక సోదరి వలె చూసుకున్నారని, సోదర భావంతో కలిసి పనిచేయడానికి ఎన్నో అవకాశాలు కల్పించిన విషయాలను ఆమె మననం చేసుకున్నారు. మీడియా ప్రతినిధుల సహకారంతోనే ఇక్కడ పనిచేసినంతకాలం జిల్లా కలెక్టర్లందరూ బాగా ప్రోత్సాహం అందించారన్నారు. బాపట్ల జిల్లాలో పనిచేయడం గొప్ప అనుభవాన్ని నేర్పిందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, నవీన్, ధనరాజ్, ఉమా, బాషా, తదితరులు పాల్గొన్నారు.







## జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఆదివారం నిట్ పరీక్షలు



**దెందులూరు ఏప్రిల్ 29 నవభూమి** నిర్వహించుటకు గాను దెందులూరు మండలములోని గోపన్నపాలెం గ్రామములో గల కేంద్రీయ విద్యాలయ స్కూల్ నందు 240 మంది విద్యార్థులు మరియు గోపన్నపాలెం గవర్నమెంట్ హై స్కూల్ నందు, 120 మంది విద్యార్థులు అల్లాట్ చేయుట జరిగినది సదరు స్కూల్ నందు గల వసతులు మరియు మౌలిక సదుపాయాలు పై శ్రీయుత తహసిల్దార్, దెందులూరు వారు పరిశీలించుట జరిగినది

## జవాన్ లక్ష్మణ రావుకు వేగేశన ఘన నివాళి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామానికి చెందిన కాసాని లక్ష్మణ రావు ఆర్మీ లో పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ . కాసాని లక్మణ రావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం ఎమ్మెల్యే తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం

### భూమి ఉన్న ప్రతి ఒక్కరైతు ఫారం పాండ్ తవ్వించుకోండి





**మద్రిపాడు-నవభూమి:** మండల కేంద్రమైన మద్రిపాడు ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ అధికారి రామ్మోహన్ అధ్యక్షన సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండల అధికారులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ నారాయణ పొదుపు ఏపీఎం బుజ్జమ్మ, మండల అధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీశ్రీనివాసులు నాయుడు, పలు శాఖ అధికారులు హాజరయ్యారు సందర్భంగా వ్యవసాయ అధికారి మెట్ట ప్రాంతమైన మద్రిపాడు ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సందర్భంగా రసాయనే ఎరువులు వదిలి సేంద్రీయ ఎరువులు తో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఆయన అన్నారు అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీ నారాయణ మాట్లాడుతూ వ్యవసాయానికి అనుగుణంగా పొలం ఉన్న ప్రతి ఫారంపాండ్ కచ్చితంగా పొలంలో తొవ్వించుకోవాలని దీనివల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకి గ్రౌండ్ వాటర్ పెరిగి అవకాశాలు ఉన్నాయని అదేవిధంగా ముఖ్యంగా ఫారం పాండ్ తవ్వించుకుంటే తక్కువ ఖర్చు తో పొగాకు నాటుకోవచ్చని ఫారం పాండ్ రైతులందరికీ పండ్ల మొక్కలు కూడా ఫ్రీగా ఇస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పలు అధికారులు హాజరయ్యారు

## ఉద్యోగ భద్రత కల్పించాలని..

**పార్వతీపురం నవభూమి :** ఉద్యోగు ల ఉద్యోగ భద్రతకు సంబంధించి సర్క్యులర్ 1/2019ను వెంటనే అమలు చేయాలని ఎన్ఎంయూ డిపో సెక్రటరీ కేబీ రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఏపీఎస్ ఆర్టీసీ లో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక డిపో వద్ద రెండు రోజుల రిలే దీక్ష చేపట్టారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.పాలకొండ: పాలకొండ డిపో దగ్గర నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రిలే దీక్షా కార్యక్రమం సోమవారం నిర్వ హించారు. ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా మాజీ కార్యదర్శి బి.నీలకం ఠం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి వావిలపల్లి రాజేష్, నాయకలు పాల్గొన్నారు.బెలగాం: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల(సీహెచ్‌వో)ను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీవీ రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. సీహెచ్‌వోల నాయకుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# కాళీపట్నం భూ సమస్య పరిష్కరిస్తాం

**మొగల్తూరు, నవభూమి :** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న కాళీపట్నం జమిందారీ భూసమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. కాళీపట్నం రెవెన్యూ గ్రామాల భూసమస్యపై జగన్నాధపురంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. 1945 నాటికి ఈ భూముల పై హక్కులతో సాగు చేసుకున్న రైతులకు శాశ్వత భూహక్కు పట్టాలిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు మాట్లాడుతూ భూహక్కు లేకపోవడంతో ఆర్థిక పరపతి లభించక, రిజిస్ట్రేషన్లు జరగక తీవ్రంగా నష్ట పోతున్నామన్నారు. 1945 కటాఫ్ తేదీని మార్చి ప్రస్తుత తేదీన సాగు చేసుకుంటున్న ప్రతీ రైతుకు వివాదంలో లేని భూములపై హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవా లని కోరారు. 2025 నాటికి సాగు చేసుకుంటున్న రైతు లకు హక్కు కల్పించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసు కువెళతామని జేసీ తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ప్రతీ రైతుకు భూ హక్కు కల్పించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, ఆర్డీవో దాసి రాజు, తహసీల్దార్ రాజ్ కిశోర్, జడ్పీటీసీ తిరుమాని బాపూజీ, పాతపాడు, కాళీపట్నం తూర్పు, పడమర, కోమటితిప్ప, జగన్నాధపురం గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, రైతు సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో 'జల్ సేవ'



**బొబ్బిలి, నవభూమి :** బొబ్బిలి రైల్వే స్టేషన్‌లో సోమవారం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) అధికారులు, సిబ్బంది జల్ సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. రైళ్లలో ఉన్న, ప్లాట్‌ఫామ్‌లపై వేచిఉన్న ప్రయాణికులకు గ్లాసులతో తాగునీరు అందజేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నన్ని రోజులు ఈ జల్‌సేవ కొనసాగిస్తామని తెలిపారు. భద్రతా పరమైన అంశాల పరిశీలన..ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జి పీసీ పండా ఆధ్వర్యంలో ఆర్‌పీఎఫ్, జీపీఎఫ్ పోలీసులు స్థానిక రైల్వే స్టేషన్‌లో భద్రతా పరమైన అంశాలను పరిశీలించారు. ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేశారు.సీసీ టీవీల పనితీరును పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టామని తెలిపారు.


## భగ్గుమంటున్న బంగారం



**సాలూరు-నవభూమి :** బంగారం ధర భగ్గుమంటున్న తరుణంలో అక్షయ తృతీయ నాడు పుత్తడి కొనుగోలుపై పలువురు తర్జనభర్జన పడుతున్నారు. వైశాఖ శుద్ధ తృతీయ సందర్భంగా ఈ నెల 30న అక్షయ తృతీయ పండగను జరుపుకోనున్నారు. ఆ రోజున ఇష్టదైవాలకు పూజలు చేస్తారు. అనంతరం ఎంతోకొంత పసిడిని కొనుగోలు చేస్తారు. ప్రస్తుతం బంగారం ధర చుక్కలను తాకింది. 24 క్యారెట్ల బంగారం పది గ్రాములు రూ. 98,280 ఉంది. 22 క్యారెట్ల బంగారం పది గ్రాములు రూ. 89,500 ఉంది. తులం బంగా రం ధర రూ.లక్ష దాటడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తుతున్నారు. గతేడాది అక్షయ తృతీయకు పార్వతీపురం మన్యం జిల్లాలో రూ. 3 కోట్లకు పైబడి పుత్తడి వ్యాపారం సాగింది. ఈ ఏడాది అక్షయ తృతీయకు బంగారం ధర అధికంగా ఉన్న నేపథ్యంలో అమ్మకాలు ఎలా ఉంటాయోనని వ్యాపారులు సందిగ్ధంలో ఉన్నారు. బంగారం ఈ ఏడాదిలో (2025)లోనే అధికంగా ధర పెరగడం విశేషం. గతేడాది అక్టో బరు నుంచి ఇప్పటికి రూ.17,800లు పెరిగింది. గతేడాది అక్టోబరులో 24 క్యారెట్ల బంగారం పది గ్రాములు రూ. 80,500 ఉండగా ప్రస్తుతం దానిధర రూ. 98,280 ఉంది. మరోవైపు పెళ్లిబాజాలు మోగుతున్నా పసిడి వ్యాపారం డీలాగా ఉన్నట్టు వ్యాపారులంటున్నారు. ఒక పెళ్లికి అయ్యే ఖర్చులో దాదాపు 37.5 శాతం బంగారం ఆభరణాలకు వెచ్చిస్తారు. ప్రస్తుతం చాలామంది అత్యవసరమైన శతమానం తది తర వస్తువుల కొనుగోలుకు ప్రాధాన్యమిస్తూ ఆభరణాల విక్రయాలను పరిమితం చేస్తున్నా రు. అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడితే బంగారం ధర తగ్గే అవకాశాలున్నాయని పలువురు భావిస్తున్నారు. గత నెల 21 నాటికి పది గ్రాములు 24 క్యారెట్ల బంగారం రూ. 1,00,015 ఉండగా అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం రూ.98,280కు తగ్గింది. ఇంకా తగ్గవచ్చన్న ఉద్దేశంతో కొనుగోలు వాయిదా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్షయ తృతీయ సందర్భంగా బంగారం కొనుగోలు చేయాలనే సెంటిమెంట్ ఉన్నవారు సైతం ఈ ఏడాది పరిమితంగానే కొనుగోలు చేసే అవకాశముందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. గతేడాది కన్నా 45 శాతం వరకు అమ్మకాలు తగ్గే అవకాశముందని సాలూరు బంగారం వర్తకుల సంఘం ప్రతినిధి సుతాపల్లి వీరవెంకటరావు తెలిపారు.

## ఇసుక సుదూరం

**భీమవరం-నవభూమి :** ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ఇప్పుడి ప్పుడే ఫలితాలను ఇస్తోంది. జిల్లాలో ర్యాంపులకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతించకపోవడంతో తూర్పు గోదావరి జిల్లా నుంచి ఇసుక దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి. పెండ్యాల ఓపెన్ ర్యాంప్‌ను జిల్లాకు కేటాయించారు. పందలపర్రు ర్యాంప్ నుంచి కూడా ఇసుక సరఫరా చేస్తున్నారు. రెండు రీచ్‌ల నుంచి నిర్మాణదారులు ఇసుకను కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసిన ఉచిత ఇసుక విధానం తొలిరోజుల్లో విమర్శలకు దారితీసింది. లారీ ఇసుక రూ.18 వేల వరకు విక్రయించారు. ప్రభుత్వం ఇసుకపై సీనరేజీ, జీఎస్టీ ఎత్తివేసినా తొలుత ధరలు తగ్గలేదు. ఓపెన్ ర్యాంప్‌లు అందుబాటులోకి వచ్చిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ఆరు యూనిట్‌ల ఇసుక రూ.9 వేలకు లభ్యమవుతోంది. దూరాన్ని బట్టి ఈ ధర పెరుగుతోంది. ర్యాంప్‌లకు దూరంగా ఉన్న భీమవరం ప్రాంతానికి చేరేసరికి ఆరు యూనిట్లు ధర రూ.12 వేలకు ఉంది.దోపిడీకి అడ్డుకట్ట ర్యాంప్‌ల్లో తొలుత టన్నుకు రూ.150 అదనంగా వసూలు చేసేవారు. ప్రైవేటు లారీలకు అవకాశం ఉండేదికాదు. ర్యాంప్‌ల వద్ద ఇసుక కోసం క్యూ కట్టేవారు. రెండు రోజులు అయితే గానీ ఇసుక లభించేదికాదు. లారీ అద్దె అదనంగా వసూలు చేసే వారు. మొత్తంగా ఇసుక వినియోగదారులకు ధర తడిసి మోపడయ్యేది. ప్రస్తుతం లారీలు వేచిచూసే పరిస్థితిని అధిగ మించడంతో అదనపు కిరాయి వసూళ్ల దందా నిలిచిపోయింది. రవాణా చార్జీలతోపాటు, తవ్వకం ధరలను వసూలు చేసి ఇసుక సరఫరా చేస్తున్నారు. అదే ఇప్పుడు వినియోగదారులకు కలసి వస్తోంది. సమీప ప్రాంతానికి 6 యూనిట్ల ఇసుక రూ.9వేలకే లారీ ఇసుక లభిస్తోంది. దూరాన్ని బట్టి ఆ ధర రూ.12 వేల వరకు ఉంది. లారీ యజమానులను, మధ్యవ ర్తులను సంప్రదిస్తే ఇసుక దిగుమతి అవుతోంది.



# మేడే వేడుకలను జయప్రదం చేయండి



**బాపట్ల - నవభూమి :** జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీన మేడే వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ కార్మికులు, నాయకులు జిల్లాలోని అన్నీ గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభించి కార్మికులను, కష్టజీవులను, రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి హక్కుల సాధనకు అవకాశం కల్పించే చట్టాలను కూడా రద్దు చేసి లేబర్ కోడ్‌ల రూపంలో కొత్త విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కూడా ఇక అవకాశం ఉండదని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకొనేందుకు ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే రైతుల పండిరచే పంటలకు మద్దతు ధర కూడా లేకుండా చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఉపాధి అవకాశాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయని ప్రజలకు కొంత ఉపశమనంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా నీరు గార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ సమస్యలన్నింటిపై ప్రజల్లో అవగాహన పెంచి భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్మికులు కర్షకుల జెండా ఎర్రజెండాను జిల్లాలోని అన్నీ ప్రాంతాల్లో రెపరెపలాడిరచాలని పిలుపునిచ్చారు.

# ఈ-వ్యర్థం.. ఇచ్చేద్దాం



**రాజాం నవభూమి :** ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం గణనీయంగా పెరిగిపోతోంది. దీంతో తయారీదారులు ఎప్పటికప్పుడు కొత్త మోడళ్లలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువుల్ని మార్కెట్లోకి డంప్ చేస్తు న్నారు. వినియోగదారులు కూడా పాత వస్తు వులకు మంగళం పాడుతూ కొత్త వస్తువులు కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. దీంతో వ్యర్థాల నిల్వలు కూడా విపరీతంగా పెరిగిపో తున్నాయి. వీటివల్ల మానవాళికి ముప్పుతో పాటు పర్యావరణానికి హాని కలిగే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఒన్స్ యూజ్‌డ్ ప్లాస్టిక్ వ్యర్థాలను, పాలిథిన్ కవర్లను నిషేధించడంతో పాటు ఈ వ్యర్థాల ఏరివేతకు ప్రభుత్వం నడుం బిగించింది. తొలిదశలో మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో వీటి ఏరివేత దిశగా అధికా రులు అడుగులు వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి ప్రతి మూడో శనివారం అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఇందుకు ఉపయో గించుకుంటోంది. జిల్లా కేంద్రంతో పాటు రాజాం, బొబ్బిలి మున్సిపాలిటీలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో ఈ వ్యర్థాల ఏరివేత కార్యక్రమం ప్రారంభించారు. వీధుల్లోకి వచ్చే పారిశుధ్య కార్మికులకు ఇళ్లల్లో ఉన్న ఈ వ్యర్థాలను అందజేయాలని కలెక్టర్ అంబేడ్కర్ జిల్లా ప్రజలకు ఇప్పటికే సూచించారు. ఈ-వ్యర్థాలంటే..పాడైన టీవీలు, టీవీల్లోని మదర్ బోర్డులు, పనిచేయని డెస్క్‌టాప్ కంప్యూటర్లు, వాటిలోని పరికరాలు, కీ బోర్డులు, మౌస్‌లు, మానిటర్లు, ఫోన్లు, సెల్‌ఫోన్లు, పాత కాలం రేడియోలు, టేప్ రికార్డర్లు, ఏసీలు, కూలర్లు, వాటిలోని విడి పరికరాలను ఈ-వేస్ట్ అంటారు. వీటివల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోయినా మనకు తెలియకుండానే ఆఫీసులు, ఇళ్లల్లో ఉంచివేడయంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. వీటినేం చేస్తారంటే.. సేకరించిన ఈ వ్యర్థాలను ఇప్పటికే ఏర్పాటు చేసిన సెంటర్లలో పొందుపరిచి వాటినుంచి పాణాంతక రసాయనాలు, ఖనిజాలను వేరుచేస్తారు. విలువైన లోహాలను వేరుచేసి అవసర మైన వాటిని ఉత్పాదక పునర్వినియోగం, పునరుత్పాదక రంగాలకు తరలిస్తారు. ఈ-వ్య ర్థాల సేకరణలో మున్సిపాలిటీలలో కమిషనర్లు, శానిటరీ అధికారులు నిమగ్నమయ్యారు. వాటివల్ల కలగనున్న అనర్థాలను వివరిస్తు న్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ-వేస్ట్‌తో అనర్థాలు..నిరుపయోగ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువుల వల్ల ప్రజారోగ్యంపై దుష్ప్రభావం పడుతుంది. ఈ-వ్యర్థాలు గాలి, నీరు, నేలను విషతుల్యం చేస్తాయి. ఇళ్లు, షాపులు, గిడ్డంగులు, ఇంటి పరిసరాల్లో ఇవి ఉండడం వల్ల వాంతులు రావ డం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తా యని, కండరాల నొప్పి, డయేరియా, తీవ్ర కాలు ష్యం, ఊపిరితిత్తులపై చెడు ప్రభావం, భూ తాపం పెరగడం, విష వాయువులు విడుదల కావడం, నేలల్లో కలిసి భూసారం క్షీణించడం వంటి అనర్థాలు ఏర్పడతాయి. ప్రజలు స్వచ్ఛందంగానే తమ ఇళ్లల్లో పేరుకుపోయిన ఈ-వేస్ట్‌ను అందజేయాలి.

# మేమూ అర్హులమే కదా!



**విజయనగరం నవభూమి :** -గంట్యాడ మండలం వసంత గ్రామానికి చెందిన రామయ్యమ్మకు 75 ఏళ్లు. భర్త గుల్లుపల్లి సత్యం వృద్ధాప్య పింఛన్ తీసుకుంటూ 2023 అగస్టు 8 తేదీన మృతి చెందారు. ఆమె వితంతు పింఛన్ కోసం 2023 నవంబరు 16న స్థానిక గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే రామయ్యమ్మకు ఇప్పటి వరకూ మంజూరు కాలేదు. దీంతో కలెక్టరేట్ ప్రజా సమస్యలు పరిష్కార వేదికకు వచ్చారు.-వేపాడ మండలం సోంపురం గ్రామానికి చెందిన రావాడ ఎర్రయ్యమ్మ భర్త చినదేముడు 2023 ఏప్రిల్ 19న మృతి చెందారు. ఆమె వితంతు పింఛన్ కోసం స్థానిక గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆమెకు ఇప్పటివరకు పింఛన్ మంజూరు కాలేదు. దీంతో ఈమె కూడా కలెక్టరేట్‌కు వచ్చారు.విజయనగరానికి చెందిన బారీపల్లి అప్పలరాములు భర్త సత్యం దేముడు 2023 మే 2 తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె జీవనానికి ఇబ్బంది కలగడంతో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పింఛన్ మంజూరు కాకపోవడంతో కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు.బాడంగి మండలం పెదపల్లి గ్రామానికి చెందిన ఆవులు నారాయణమ్మ భర్త సంగమేషి 2023 జూన్ 2న అనారోగ్యంతో మరణించారు. దీంతో నారాయమ్మ వితంతు పింఛన్ కోసం గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోగా ఈమెకు కూడా మంజూరు కాలేదు. ఈ పరిస్థితిలో ఆమె కలెక్టరేట్‌లో పించన్ మంజూరు చేయాలని కోరారు.డెంకాడ మండలం గుణుపూరు గ్రామానికి చెందిన సిరిగుడు మంగమ్మ భర్త పైడితల్లి 2023 ఏప్రిల్ 27న మృతి చెందారు. ఆమె జీవనాధారానికి ఇబ్బంది కలగడంతో సచివాలయంలో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు భర్త చనిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్నా పింఛన్ మంజూరు కాకపోవడంతో కలెక్టరేట్‌కు వచ్చారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఇలాంటి వారి సమస్యలు అధికంగా వచ్చాయి. ప్రభుత్వం స్పౌజ్ కోటా పింఛన్ మంజూరుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే 2023 డిసెంబరు నుంచి 2024 అక్టోబరు వరకు భర్తలు చనిపోయిన వారికి పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే 2023 డిసెంబరు నెలకు ముందు భర్తలు చనిపోయిన వారి గురించి స్పష్టత ఇవ్వకపోవడంతో అలాంటి వారంతా ఆందోళన చెందుతున్నారు. తమకు కూడా పింఛన్ మంజూరు చేయాలని కలెక్టరు బీఆర్ అంబేడ్కర్, జేసీ సేతు మాధవన్, డీఆర్వో శ్రీనివాసమూర్తికి వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 188 వినతులు రాగా వీటిలో డీఆర్‌డీఏ పింఛన్ల మంజూరుకు 30వినతులు, రెవెన్యూకు 80, పీఆర్‌కు 15 వినతులు వచ్చాయి. వెంటనే వీటిని పరిష్కరించాలని ఆయాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించండి



**భీమవరం నవభూమి :** అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగరాణి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమంలో 246 అర్జీలను స్వీకరించారు. మం డలస్థాయి అధికారులతో చర్చించాలని, సంబంధిత శాఖకు అప్పగించాలని సూచించారు. ఎక్కువ ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్న శాఖలకు ఈనెల 30న వర్క్‌షాప్ నిర్వహిస్తామన్నారు. వచ్చిన ఫిర్యాదులలో కొన్ని..తాడేపల్లిగూడెంకు చెందిన తోపు సాయి కిశోర్ పుట్టుకతో వెన్నెముక, కిడ్నీ సమస్యల బాధపడుతున్నానని, రూ.6 వేల పింఛన్‌తో జీవనం సాగిస్తున్నానన్నారు. రూ.15వేల పింఛన్ మంజూరు చేయాలని కోరారు.భీమవరం పట్టణం గునుపూడికి చెందిన నాగేశ్వరరావు (68) రూ.15వేల పింఛన్ మంజూరు చేయాలని కోరారు.తన మనవడు ఇంటి స్థలాన్ని ఆక్రమించుకొని కాగితాలపై సంతకాలు పెట్టించుకున్నాడని, ఆ స్థలం తన కూతురికి చెందేలా చేయాలని ఇరగవరం మండలం యర్రాయిచెరువు గ్రామానికి చెందిన జుత్తిగ సరస్వతి (85) కోరారు.ఇరగవరం మండలం కావలిపురంలో పంచాయతీ స్వీపర్‌గా 2014 జూన్‌లో ఉద్యోగ విరమణ చేశానని, జిల్లా పరిషత్ పింఛన్ జిల్లాల విభజన అనంతరం నిలిచిపోయిందని, పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# అందరికీ కోసం రాజ్యాంగం రాసిన మహామేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్





**బాపట్ల -నవభూమి :** మండలంలోని చందోలు గ్రామంలోని పెద్ద మాలపల్లి అంబేద్కర్ యూత్, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ముఖ్య అతిథులుగా ఏపీ మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ మారుమూడి విక్టర్ ప్రసాద్, కడప మున్సిపల్ కమిషనర్ కూచిపూడి రాకేష్ చంద్ర హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో వారు మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు.అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు.ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు.ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని ఇది భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే చిహ్నం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత మార్పు సుధాకర్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేన్ నాయకులు ప్రకాష్, దళిత ఉద్యమ నాయకురాలు డాక్టర్ అడే బుజ్జి, చుక్కా నాగభూషణం, యోబు,చెట్టుపల్లి వసంతరావు, నిర్వాహకులు మండే సాగర్ మిత్రబృందం తదితరలున్నారు.

## సోలార్‌పై ఆసక్తి అంతంతే!

**రాజాం-నవభూమి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సూర్యఘర్ యోజన పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రజలకు విద్యుత్ చార్జీల భారం తగ్గించడంతో పాటు విద్యుత్ తయరీలో వాడే బొగ్గు వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని అదుపు చేయవచ్చునని సోలార్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చాయి. గత ఎన్టీయే ప్రభుత్వమే పీఎం సుర్యఘర్ పథకాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచి రాయితీలు ప్రకటిస్తూ వస్తోంది. అయితే వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రాధాన్యతను గుర్తించలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పథకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. రాయితీని ఉపయోగించుకుని విద్యుత్ చార్జీల భారాన్ని కూడా తగ్గించుకోవచ్చునని ప్రచారం చేస్తోంది. అయినా ప్రజల నుంచి పెద్దగా స్పందన లేదు. సూర్యఘర్ పథకంలో మూడు కిలోవాట్ల యూనిట్ ఏర్పాటు చేసుకుంటే రూ.78 వేల వరకూ రాయితీ అందించనుంది. ఇంటి అవసరాలకుపోను విద్యుత్ మిగిలి ఉంటే విక్రయించవచ్చు. డిస్కంలే కొనుగోలు చేసి ఆ నగదును లబ్ధిదారుడి ఖాతాలో జమ చేస్తాయి. అయితే మన రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అయినా వినియోగదారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేదు.మిగులు విద్యుత్ కొనుగోలు..ఎవరైనా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుచేసుకొని.. వారు వాడిన విద్యుత్ కంటే ఎక్కువ ఉత్పత్తి జరిగితే అది వారికే లాభం. మిగులు విద్యుత్‌ను ప్రభుత్వమే తిరిగి కొనుగోలు చేస్తుంది. డిస్కంలే ఆ మిగులు విద్యుత్‌ను కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టింది. ఒకసారి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే 25 సంవత్సరాల పాటు నిరంతరాయంగా వాడుకోవచ్చు. కిలో వాట్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే దాదాపు రూ.90 వేల నుంచి రూ.1.20 లక్షల వరకూ ఖర్చవుతుంది. ఇందులో రూ.30 వేల వరకూ ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. రెండు కిలోవాట్ల ప్లాంట్ అయితే రూ.లక్ష నుంచి రూ.1.45 లక్షల ఖర్చు అవుతుంది. రూ.60 వేల వరకూ సబ్సిడీ ఇస్తుంది మూడు కిలోవాట్ల యూనిట్ అయితే రూ.1.80 లక్షల నుంచి రూ.2.20 లక్షల ఖర్చు అవుతుంది. రూ.90 వేల వరకూ రాయితీ పొందవచ్చు. ఇంటి అవసరాలకు విద్యుత్‌ను పొదుపుగా వాడుకుంటే.. చాలా వరకూ మిగలనుంది. దానిని డిస్కంలకు అమ్మి కొంత ప్రయోజనం కూడా పొందవచ్చు.బహుళ ప్రయోజనం..సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో లబ్ధిదారుడితో పాటు ప్రభుత్వానికి ప్రయోజనమే. అయితే ప్రభుత్వానికి ఖర్చు పెరిగినా.. దీర్ఘకాలంలో విద్యుత్ పంపిణీ, కొనుగోలులో భారం క్రమేపీ తగ్గుముఖం పడుతుంది. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 200లోపు యూనిట్లకు ఉచితంగానే విద్యుత్ అందిస్తున్నారు. సాధారణంగా ఒక్కో యూనిట్‌కు రూ.6 ఖర్చు అవుతుంది. సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేస్తే చాలా వరకూ ప్రభుత్వానికి ఆదా అయినట్టే. ఎక్కువ మంది ఎస్సీ లబ్ధిదారులు 150 యూనిట్లకు మించి వాడడం లేదు. వారు గనుక కిలోవాట్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేసుకుంటే 120 యూనిట్లను అందిస్తుంది. అప్పుడు ప్రభుత్వంపై కేవలం 20 నుంచి 30 యూనిట్ల భారమే పడుతుంది. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు 50,685 మంది ఉన్నారు. అటు పార్వతీపురం మన్యం జిల్లాలో 73,328 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇప్పటివరకూ ఒక శాతం మంది కూడా వినియోగించుకోలేదు. ఏడాదిగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్నా.. సూర్యఘర్ కింద సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు ముందుకు రావడం లేదు.

